RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -304 పేజీలు - 08 వెల - 04/- గురువారం18 సెప్టెంబర్ 2025




# మహిళల భద్రతకు భరోసా

**మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం**

**పెవి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు**

**ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది**

**సిఎం చంద్రబాబు నాయుడు**




విశాఖపట్నం,, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని,మిగతాది 2లో...

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**

**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**



భోపాల్,,**సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు.మిగతాది 2లో...

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**

**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**

లండన **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మిగతాది 2లో...




# జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట



**140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ**

**ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు**

**ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి ధరలు తగ్గుదల**

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి**

విశాఖపట్నం, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** :దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**





2లో.



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

**తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం**

**నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్**

**ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం**

హైదరాబాద్, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం.మిగతాది 2లో...

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు..

**తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు**



2లో.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

**చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం**



2లో.

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

**పిటిషన్ దాఖలు చేసిన సిట్**



అమరావతి **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు-మిగతాది 2లో...

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

**(మొదటి పేజీ తరువాయి)**

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# మహిళల భద్రతకు భరోసా

**(మొదటి పేజీ తరువాయి)**

అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

# జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట

**(మొదటి పేజీ తరువాయి)**

సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు. అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే మృతి**

**ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి**

నెల్లూరు, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ముత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

**(మొదటి పేజీ తరువాయి)**

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు.. తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు

**సెప్టెంబర్ , సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఓటర్లకు మరింత స్పష్టమైన, సౌకర్యవంతమైన ఓటింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల డిజైన్, ముద్రణలో పలు మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నూతన విధానాన్ని తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. **ఓటర్ల సౌకర్యమే ప్రధాన లక్ష్యం**

ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇక మీదట ఈవీఎంపై ఉండే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో, మరింత పెద్దవిగా కనిపించనున్నాయి. ఫోటో కోసం కేటాయించిన స్థలంలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించేలా వీటిని ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని సులభంగా గుర్తించేందుకు వీలవుతుంది. అభ్యర్థుల పేర్లను కూడా పెద్ద అక్షరాలతో, ఒకే రకమైన ఫాంట్‌లో ముద్రించడం ద్వారా చదవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దృష్టి సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

**నాణ్యత, స్పష్టతకు పెద్దపీట**

బ్యాలెట్ పేపర్ల నాణ్యత విషయంలో కూడా ఈసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ పేపర్ల కోసం 70 జీఎస్‌ఎం నాణ్యత కలిగిన కాగితాన్ని ఉపయోగించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకంగా పింక్ రంగు పేపర్‌ను వాడాలని ఈసీ నిర్దేశించింది. దీనికి నిర్దిష్టమైన ఆర్‌జీబీ విలువలను కూడా కేటాయించింది. అంతేకాకుండా, అభ్యర్థుల సీరియల్ నంబర్లను అంతర్జాతీయ అంకెల రూపంలోనే (1, 2, 3...) ముద్రిస్తారు. ఈ మార్పులన్నీ ఓటింగ్ ప్రక్రియలో స్థిరత్వాన్ని తీసుకురావడంతో పాటు ఓటర్లలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చేస్తాయని అధికారులు తెలిపారు.

**సంస్కరణల్లో భాగంగానే ఈ మార్పులు**ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు, ఎన్నికల ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గత ఆరు నెలల్లో తాము చేపట్టిన 28 సంస్కరణల్లో ఇదొక భాగమని ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఈ అప్‌గ్రేడెడ్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బీహార్‌తో ప్రారంభించి, రాబోయే అన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం" అని ఈసీ వెల్లడించింది.

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

**(మొదటి పేజీ తరువాయి)**

అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఐఏఎస్ విశాంత్రి అధికారి ధనుంజయ్ రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు- గోవిందప్ప బాలాజీలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం బెయిల్ మంజూరు కాలేదు. అలాగే ఎంపీగా ఉన్న తాను.. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ బెయిల్ కోసం మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు సైతం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- హక్కు వినియోగించుకుని.. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి కోర్టు స్పష్టం చేసింది. ఇంకో వైపు మద్యం కుంభకోణంలో భాగంగా భారీగా నగదుతోపాటు- ఆస్తులను సైతం ప్రభుత్వ అధికారులు జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**(మొదటి పేజీ తరువాయి)**

సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

## చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి,**సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి ):**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై చర్చ జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సమావేశ వివరాలను మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత వెల్లడించారు. బీసీల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై చర్చించామని సవిత పేర్కొన్నారు. బీసీలపై దాడుల నివారించడంపై, వారి రక్షణ కోసం చట్టబద్ధంగా చేయాల్సిన అంశాలపై చర్చించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ నేతలు, ప్రజలను వేధించడమే లక్ష్యంగా అక్రమంగా కేసులు పెట్టారని, బీసీలను గత ప్రభుత్వం దారుణంగా హింసించిందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు బీసీలకు రక్షణ కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి మాన ప్రాణాలను, ఆస్తులు కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు (స॥సుశషు ఘాశష॥ ఆ). బీసీల రిజర్వేషన్లను చంద్రబాబు 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం ఆ రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించిందని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు ఏం చేయాలనే దానిపై చర్చించామని, దీనిపై న్యాయ పరిశీలన చేసి పకడ్బందీ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే లోపు రిజర్వేషన్లను పెంచే పక్రియను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 17:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గాజులపల్లె గ్రామంలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల పరిసరాలలో నీటి నిల్వలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు ఎక్కడ నమోదు కాలేదన్నారు. వైరల్ ఫీవర్లు టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అన్నారు.సీజన్ మార్పులతో వచ్చే వ్యాధులు దరిదాపులకు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని తెలిపారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబులుతాయన్నారు.పనికి రాని టైర్లు, బకెట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో నీళ్లు నిల్వ ఉంచకూడదన్నారు. ఖాళీ చేసి పనికి రాని వస్తువులను పడేయలని, కూలరులో ఉన్న నీళ్లను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తినే ఆహారం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరికైనా సీజన్ వ్యాధులు ప్రభలుతే, వెంటనే ఏఎన్ఎం లకు గాని ఆశా కార్యకర్తలకుగాని తెలియజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు రక్త పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా సీజనల్ వ్యాధులకు గురైతే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 19వ తేదీన మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 25వ తేదీన గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సెంటర్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు పిల్లలకు ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందని, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ తదితర వాటికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరికైనా నిర్ధారణ అయితే వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. గాజులపల్లి గ్రామ పరిధిలోని ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెంచిన టిక్కెట్ ధరలతో ఓజికి అనుమతి

**అమరావతి, సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతోంది. ఈ మూవీ ఈ నెల 25న రిలీజ్ కానుంది. చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెనిఫిట్ షోకి, కొన్ని రోజుల పాటు- టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. సంబంధిత జీవో బుధవారం విడుదలైంది. ఈ నెల 25న రాత్రి 1గంటకు ప్రదర్శించే బెనిఫిట్ షో టికెట్ ధర రూ.1000 (జీఎస్టీతో కలిపి). సినిమా విడుదల రోజు నుంచి అక్టోబరు 4 వరకూ టికెట్ ధరలు ఇలా.. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.125 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 (జీఎస్టీ సహా). నిర్ణయించారు.

# వైసీపీ పాలనలోనే..మెడికల్ కళాశాలలపై పి. పి జీఓ.

**పనిలేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెదవలు మెడికల్ కళాశాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది.**

**ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం.**

**ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు చదువకూడదనే వైసీపీ పీజుల మోత జీవో.**

**మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది.**

**దేశ వ్యాప్తంగా మహిళల కోసం లక్ష మెడికల్ క్యాంపులు.**

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17:** రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాల పై గత వైసీపీ పాలనలోని ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్య పి పి జీవో నే అమలు చేస్తున్నారని, కొత్త గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి మార్పులు చేయలేదని, రాష్ట్రంలో పనీ పాట లేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెధవలు మెడికల్ కళాశాలపై అడ్డదిడ్డంగా మొరుగుతుంటే తాను డాక్టర్ గా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సి వస్తుందని, వైసీపీ అవాస్థవ ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, మహిళల ఆరోగ్యం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో దేశ వ్యాప్తంగా లక్ష ఉచిత మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అతిథిగా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ..ఆకాశంలో సగం, అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అభివృద్ధిలో మహిళలకు పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడులు పెద్ద పీఠ వేస్తున్నారని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, మహిళా చైతన్యంతోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని నమ్మిన నేతలు పీఎం మోడీ, సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అది జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై పడి అవాస్థవ ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని, సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని, అది ఓర్వలేని వైసీపీ తప్పుడు ప్రచారం మెడికల్ కళాశాలలపై చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.రెండు రోజుల క్రితం నంద్యాల వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కళాశాల గురించి మాట్లాడారనీ, వాస్తవాలు మాట్లాడింటే బాగుండేదని, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఎక్కడా అని ఆమె రవిని ప్రశ్నించారు. మరొక వైసీపీ రౌడీ వెదవ మీ జోబుల్లోంచి ఇచ్చారా, ఎవడబ్బ సొమ్ము మెడికల్ కళాశాలలకు ఇచ్చారని నోటికొచ్చినట్లు మాట్లాడడంపై బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 8,500 కోట్లు 17 మెడికల్ కళాశాలలకు ఇస్తే పనులు చేయకుండా మళ్ళీ మీరే నోరుపారేసుకోవడం ఏంటని వైసీపీ నాయకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలధీశారు.ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం కు కూడా వైసీపీ నాయకులకు తేడా తెలియదు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు వైసీపీ కీ ఇదేళ్ళు పట్టింది. అవి కూడా అసంపూర్తిగానే వదిలేసి వెళ్లి పోయారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తి చేసి పేద విద్యార్థుల వైద్య విద్య, పేద రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల అని ఎందుకు వచ్చింది రవి గారు, మీ తప్పుడు నిర్ణయాలపై ఇక్కడి రైతులు హైకోర్టుకు వెళ్ళితే ప్రభుత్వ,





ప్రయివేట్ భాగస్వామ్యం అంటే కుదరదు అని కోర్టుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అని చెప్పి అనుమతి తెచ్చుకుంది అందరికీ తెలుసన్నారు.2023 లో 108 జీవో లో ఏముందో వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు పీజు చెల్లించే పరిస్థితి ఈ 108 జీవో లో ఉందా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలధీశారు. క్యాటగిరి బి. సి. లో రూ. 65 లక్షలు, కోటి రూపాయలు ఎందుకు నిర్ణయించారని ఈ అధిక ఫీజు పేద విద్యార్థులు చెల్లించి వైద్య విద్య నేర్చుకోగలరా వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం నిదర్శనం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచి మధు ఆధ్వర్యంలో

# వైభవంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు.

**భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ..!**

**భారతదేశం అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ.**

**...పేద,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గింపు.**

**...22 నుంచి నిత్యావసర వస్తువులు తగ్గింపు.**

**...ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు కు సేవాకార్యక్రమాలు.**



















**నంద్యాల సెప్టెంబర్ 17:** భారతదేశం అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.బిజెపి పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయం వద్ద బిజెపి ,నాయకులు,కార్యకర్తలు తో కేసి ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బాలాజీ కాంప్లెక్ లోని కళ్యాణ మండపం లో భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి రోగులకు,వారి బంధువులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని అన్నారు.నిత్యవసర వస్తువులు భారీగా పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను కలిసివేశాయన్నారు.ఈ నెల 22 నుంచి జీఎస్టీ తగ్గించడంతో 355 రకాల వస్తువులు తగ్గుముఖం పడతాయన్నారు.చిన్న,చిన్న వస్తువులతో పాటు కార్ల వరకు భారీగా ధరలు అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని పుట్టినరోజు వేడుకల సందర్భంగా 15 రోజులు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.మనిషి ప్రణయ్ ఎంతో విలువైనదని రక్తం దొరకక ఎందరో మృత్యువాత పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి,రక్తాన్ని సేకరించి ఎందరో ప్రాణాలు నిలబెట్టడానికి ఆయన పెద్ద మనసుకు సెల్యూట్ చేయాల్సిందే అన్నారు. పూట గడవక ఎందరో ఆకలికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి అన్నదానాలు చేస్తే పలువురు కడుపు నిండుతుందన్నారు.సేవా పహాడ్ అనే పేరుతో ఎన్నో మంచికార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.నంద్యాల జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నాయకులు,బూతు కమిటి సభ్యులు సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు.పుట్టినరోజు వేడుకలు నాయకులు స్వలాభం కోసం చేసుకునేవారని,ప్రధాని ఆడంబరాలకు పోకుండా ప్రజల సమస్యలు గుర్తించి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.దేశవ్యాప్తంగా ఎందరో రక్తదానం,అన్నదానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసేట్టి కృష్ణమూర్తి,కసెట్టి చంద్రశేఖర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ,నిమ్మకాయల సుధాకర్,ఉపేంద్రనాథ రెడ్డి,చంద్ర,బాలముని, బెక్కెం నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మార్గదర్శకశక్తిగా మోడీ

## బర్త్‌డే విషెష్ తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి, సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మోదీ అని కొనియాడారు. భారత్ పట్ల ప్రధాన దృష్టి కేవలం పాలన గురించి మాత్రమే కాదని, దేశ ఆత్మను మేల్కొల్పడం అని అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రధానికి పవన్ బర్త్‌డే విషెస్ తెలియజేశారు.గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీ జీ మీ అద్భుతమైన ప్రయాణంలో అచంచలమైన క్రమశిక్షణ, నిబద్ధత ద్వారా, మన దేశానికి మార్గదర్శక శక్తిగా ఎదిగిన నాయకుడు మీరు. భారత్ పట్ల మీ దృష్టి కేవలం పాలన గురించి కాదు, దేశ ఆత్మను మేల్కొల్పడం.. ప్రజలలో ఆత్మవిశ్వాసం, గౌరవం, ఐక్యతను పెంపొందించడం. ప్రతి పౌరుడు మన సంస్కృతి, వారసత్వం మరియు జాతీయ గుర్తింపు పట్ల గర్వపడేలా మీరు ప్రేరేపించిన విధానం భారతదేశ స్ఫూర్తిని బలోపేతం చేసింది. ఆత్మనిర్భర్ భారత్ కోసం మీ అవిశ్రాంత కృషి, పేదలు, అణగారిన వర్గాల పట్ల మీ దృఢ సంకల్పం మీ నాయకత్వానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోయే లక్షణాలు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం - వీక్షిత్ భారత్ కోసం మీ సంకల్పం ప్రతి భారతీయుడు దేశ నిర్మాణంలో పాల్గొనడానికి ఒక స్పష్టమైన పిలుపు. భారతదేశ ప్రయోజనాలను కాపాడటం, ప్రధాన శక్తులతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం. ఈ ప్రత్యేకమైన రోజున, మీరు ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని, మన దేశాన్ని నడిపించడానికి అచంచలమైన శక్తిని ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు మోడీ జీ' అంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మహానందిలో ఘనంగా పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 17:** ప్రపంచానికి అభివృధి అంటే ఏమిటో చూపించిన ఘనత పీఎం నరేంద్ర మోడీకే దక్కుతుందని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు శివ నరసింహ గౌడ్ పేర్కొన్నారు. మహానందిలో బీజేపీ మహానంది మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముందుగా శ్రీ కామేశ్వర సహిత మహానందీశ్వర స్వామివారి దర్శించుకుని మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు శివ నరసింహ గౌడ్ మాట్లాడుతూ మేడ్ ఇన్ ఇండియా,ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచాలు సగర్వంగా భారతదేశం వైపు చూపేలా చేశారన్నారు.ప్రజల కోసం నిరంతరం కృషిచేసే ప్రధాని దొరకడం అదృష్టం అన్నారు.సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్,వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మోడీ పరిపాలన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహానంది మండల సేవ పక్వాడ్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు,గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,జనసేన నాయకులు మహేశ్వరయ్య,మురళి, ప్రసాద్,బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి, సురేష్,ప్రసాద్ గౌడ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం18 సెప్టెంబర్ 2025

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

**'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం**

**పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న**

**అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం**




తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నేడు సీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు



**విశాఖపట్నం/అమరావతి, సెప్టెంబరు 17:** మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, దక్షిణ కోస్తా మీదుగా బంగాళాఖాతం వరకూ, దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకూ వేర్వేరుగా ఉపరితల ద్రోణులు విస్తరించాయి. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఎండ తీవ్రత కొనసాగడంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. ఈ ప్రభావంతో బుధవారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురిశాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో 6.4, ఉమ్మడి చిత్తూరు జిల్లా నింద్రలో 5.9, కె.ఉప్పలపాడులో 5.3, వేములపాడులో 4.7, చిలకపాడులో 4.5, విజయనగరం జిల్లా రాజాంలో 4, కాకినాడలో 3.9 సెంటీమీటర్ల వాన పడింది. రానున్న 24 గంటల్లో రాయలసీమలో అనేకచోట్ల, కోస్తాలో పలుచోట్ల ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని, రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో అక్కడక్కడ భారీవర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, గురువారం రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఒకటీరెండు చోట్ల, అలాగే కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, ఈనెల 22న లేదా 23న ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించనుందని, అది అల్పపీడనంగా మారుతుందా? లేదా? అనేది రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని ఇస్రో వాతావరణ నిపుణుడు ఒకరు తెలిపారు. ఈనెల 26న లేదా 27న మధ్య బంగాళాఖాతంలో ఇంకో ఉపరితల ఆవర్తనం ఆవరించనుందన్నారు. ఇది బలపడే అవకాశం ఉందని అంచనా వేశారు.

# సురవరం బాటలో నడవడమే పార్టీ శ్రేణులకిచ్చే నిజమైన నివాళి.

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ. -నంద్యాలలో ఘనంగా సురవరం సంస్మరణ సభ.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17:** సురవరం బాటలో నడవడమే ఆయనకు పార్టీ శ్రేణులు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, సాగునీటి సాధన సమితి వ్యవస్థాపకులు బొజ్జా దశరథరామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, భగత్ సింగ్ గ్రంథాలయ చైర్మన్ శంకరయ్య, మైనార్టీ నాయకులు అబ్దుల్ సమద్, జేఏసీ నాయకులు అబూలైస్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షణ్ముఖరావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, ఎస్డిపిఐ జిల్లా కార్యదర్శి ఏజాస్, ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి పులికొండన్న, ఏఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబం మొదటి నుండి ఉద్యమబాటలో ఉందని, వారి పెదనాన్న సురవరం ప్రతాపరెడ్డి సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశ రాజకీయాల్ని ఔపాసన పట్టిన వ్యక్తి అని ఆమె కొనియాడారు. సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్న సమయంలో యువజన, విద్యార్థి సంఘాలను తీర్చిదిద్దేందుకు తీవ్రంగా కృషి చేశారన్నారు. 15% మహిళలు ఉండేలా ఆయన అప్పటిలోనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులను ఉద్యమంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేశారన్నారు. యూపీఏ 1 ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేశారన్నారు దేశ రాజకీయాలపై స్పష్టమైన అవగాహన ఉన్న నాయకుడని పేర్కొన్నారు. కేంద్రం ఎన్నికల సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుందని ఆమె ఆరోపించారు. స్వతంత్ర ప్రతిపత్తిని వదిలేసి పాలకపక్షాలకు ఊడిగం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బిజెపి నేడు అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప జాతీయ నాయకుడని కొనియాడారు. చిన్నతనంలోనే విద్యార్థి నాయకుడిగా ఎదిగి యూనివర్సిటీలో జరిగే దౌర్జన్యాలను వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడంలో ఆయన అప్పట్లోనే పోరాటం చేశారన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడతారని, చిన్న సమస్యలు ఉన్న ఎలుగెత్తి చాటే గొప్ప స్వభావం కమ్యూనిస్టులదన్నారు. నల్లగొండ ఎంపీగా ఉన్న సమయంలో తాను సురవరం సుధాకర్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని ఆయన గుర్తు చేసుకున్నారు. సాగునిటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామ్ రెడ్డి మాట్లాడుతూ యువతను కమ్యూనిస్ట్ పార్టీలో చేర్చుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రమేష్ బాబు, భార్గవ్, టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్. పిచ్చయ్య, కళాకారులు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయి.

**కలెక్టరేట్లో ఘనంగా విశ్వకర్మ జయంతోత్సవం. -బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 17:** శ్రీ విరాట్ విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య మాట్లాడుతూ...విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతి వృత్తుల పరికరాలు విశ్వకర్మ తయారు చేశారని, ఎన్నో దేవతా విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ ఇచ్చారన్నారు. నేడు ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల వారికి అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. చేతి వృత్తుల వారి సాంప్రదాయ హస్త కళా నైపుణ్యాల పెంపునకు, వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం తీసుకొచ్చిందన్నారు. ఇందులో చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని ఇవన్నీ చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుభాకర్, డోన్




అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయండి.

**బ్యాంకర్లను సూచించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 17:** జిల్లాలోని రైతులకు పంట రుణాలు, మహిళా గ్రూపులు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, యువత ఉపాధి రంగానికి అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ , డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిడియం కార్తీక్, ఆర్బీఐ ఆర్ఎం రామకృష్ణ, కెనరా బ్యాంక్ ఆర్ఎం సుశాంత్ కుమార్, ఎపిజిబి ఆర్ఎం వెంకటరమణ, ఎల్డీయం రవీంద్రకుమార్, డిఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ కార్పోరేషన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం రూ. 15,120 కోట్ల వార్షిక రుణ లక్ష్యానికి గాను జూన్ 30 నాటికి రూ. 5,360 కోట్లు మాత్రమే సాధించారని, మిగిలిన లక్ష్యాన్ని నిర్దేశిత త్రైమాసికాల ప్రకారం పూర్తిచేయాలని బ్యాంకర్లను సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన పంట రుణాలు, ఎమ్ఎస్ఎంఇ, ప్రధానమంత్రి విశ్వకర్మ, ముద్ర, గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, స్వయం ఉపాధి కోసం స్టార్టప్/వ్యాపార రుణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పంట రుణాలకు




సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు పూచీకత్తు లేకుండా రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే కౌలు రైతులకు కూడా రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు ప్రధానమంత్రి జన్ ధన్, పొదుపు లక్ష్మి పాత ఖాతాలను ఆధార్ కార్డ్ లేదా ఓటర్ కార్డు తో అనుసంధానం చేసి ఈకేవైసీ పూర్తి చేయాలని జేసీ సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరైన సమయంలో చేరేందుకు బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తూ, జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులను చేర్చడంతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సరళంగా, పారదర్శకంగా అందించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.




పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు ఇవ్వకపోయినా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే స్టాండప్ ఇండియా రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యం అధ్వాన రీతిలో ఉందని అన్ని బ్యాంకులు ముందుకు వచ్చి ఎస్సీ ఎస్టీ, కొత్త మహిళా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు మినహా 57 వేల మందికి రుణాలు మంజూరు చేయాల్సి ఉందని ఈ మేరకు సంబంధిత బ్యాంకర్లు ముందుకు వచ్చి త్వరితగతిన రుణాల మంజూరుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నాబార్డ్ డీడీఎం కార్తిక్ మాట్లాడుతూ దీర్ఘకాలిక పెట్టుబడులు, అత్యధిక దిగుబడినిచ్చే ఉత్పాదక పంటలకు రైతులు మార్పు చెందితే సంబంధిత రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు.

# మోడల్ స్కూల్లో అధునాతన పాల్ లాబ్.





**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 17:** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్ ల్యాబ్ ను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ నేర్చుకునే శైలికి, సామర్థ్యాలకు అనుగుణంగా, తాము కోరిన వేగంతో చదువుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ల్యాబ్ లో 30 అధునాతన కాన్ఫిగరేషన్ గల టాబ్ లు, హెడ్‌ఫోన్లు విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ ల్యాబ్ 6వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం వంటి ప్రధాన విషయాలను వ్యక్తిగత అభిరుచులకు తగ్గట్లుగా సులభతరంగా నేర్చుకోవచ్చు అన్నారు. పాల్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిగతంగా నిర్దేశిత మార్గాల్లో అభ్యాసం, వీడియో పాఠాలు, తక్షణ ఫీడ్‌బ్యాక్ లాంటి శిక్షణ అందుతుందని తెలిపారు. పాల్ ల్యాబ్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, బాగా నేర్చుకునే అవకాశాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట

## పట్టా పేరుతో ప్లాట్లు కేటాయిస్తూ జివో జారీ



అమరావతి **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి :**ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడుపోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్రబాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

----

# భార్యపై భర్త దాడి: మహిళా కమిషన్ సీరియస్

అమరావతి **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి ):** ప్రకాశం జిల్లాలో భార్యపై భర్త పైశాచిక దాడిని రాష్ట్ర మహిళా కమిషన్ ఖండించింది. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు ఎస్టీ కాలనీలో జరిగిన ఘటనను తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి దురాగతాలను సమూలంగా నిర్మూలించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

-----

# జిఎస్టీ రెండు శ్లాబులకు కుదింపు

## సాహసోపేత నిర్ణయమన్న కేశవ్




విశాఖపట్నం, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి** జీఎస్టీ సంస్కరణల మీద ప్రధాని మోడీ ప్రకటన చేసిన నెల రోజుల వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని సుసాధ్యం చేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సంస్కరణలను అన్ని పార్టీలు ముక్తకంఠంతో ఆమోదించడం సక్సెస్ కి ఉదాహరణ అన్నారు. రెండు స్లాబ్స్ విధానం అమలు చేయడం ఈజీ వ్యవహారం కాదు.. దాని వెనుక విస్తృతమైన కృషి దాగి ఉందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ టిపికల్ ఇండియన్ మదర్ అని ప్రసంశించారు. ఎక్కడ ఖర్చు పెట్టాలో.. ఎక్కడ నియంత్రించాలో తెలిసిన సీతారామన్ అద్భుతమైన పద్ధతిని ప్రతిపాదించి అమలు చేస్తున్నారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. అయితే, విభిన్నపార్టీలు రాజకీయ వైరుధ్యాలతో పని చేస్తున్నప్పటికీ, జీఎస్టీ సంస్కరణల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకుండా వ్యవహరించారు అని పయ్యావుల కేశవ్ చెప్పుకొచ్చారు. ఫైనాన్స్ మంత్రి దగ్గర అందరూ లాబీయింగ్ చేస్తే పేద వాళ్ల కోసం లాబీయింగ్ చేసిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ.. ఎన్నికల ముందు రేట్లు- తగ్గించడం చూస్తాం.. కానీ, దేశం కోసం పని చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం నిత్యం సంస్కరణ విధానంలో పని చేస్తుంది అన్నారు. ఃఘాఃఊ లకు క్రెడిట్ గ్యారెంటీస్ సహా కీలక విధానాలు అమలు చేస్తున్నారు అని ఆర్థిక మంత్రి కేశవ్ తెలిపారు.

------------

# 21 పిత్రు అమావాస్యరోజు సూర్య గ్రహణం

## భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి



యాదగిరిగుట్ట **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చందగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పిత్రు అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు-ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

**పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం**

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం**



హైదరాబాద్ **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం.

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్భందంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్టాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం

చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

---------

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**

**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**



హైదరాబాద్, **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులకు చెక్.. మద్యం దుకాణాల్లో 100 శాతం డిజిటల్ చెల్లింపులు: సీఎం చంద్రబాబు ఆదేశాలు

విశాఖపట్నం **సెప్టెంబర్ 17ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో బెల్ట్ షాపుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అన్ని మద్యం దుకాణాల్లో 100 శాతం డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నగదు లావాదేవీల వల్లే బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించిన సీఎం, మద్యం అమ్మకాల విషయంలో పారదర్శకతకు పెద్దపీట వేశారు. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని కచ్చితంగా అమలు చేసే దుకాణాలకే భవిష్యత్తు కేటాయింపుల్లో ప్రాధాన్యం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బార్ల ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై కూడా అధికారులను ఆరా తీశారు. మద్యం దుకాణాలతో పోలిస్తే బార్లకు సరఫరా చేసే మద్యం ధర 16 శాతం అధికంగా ఉండటమే ప్రధాన సమస్య అని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. మొదట పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చి, ఆ తర్వాత బార్ల ఏర్పాటుకు వెళ్లడం వల్ల కూడా సమస్యలు తలెత్తాయని కొందరు అధికారులు వివరించారు. దీని వెనుక ఉన్న కారణాలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని సీఎం సూచించారు.సమావేశంలో ఎర్రచందనం ద్వారా రాష్ట్రానికి ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన ఎర్రచందనాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యామని అన్నారు. ఎర్రచందనాన్ని నేరుగా అమ్మే బదులు, తిరుపతి డిపోలోనే బొమ్మలు వంటివి తయారు చేసి విక్రయిస్తే అధిక లాభాలు వస్తాయని సూచించారు.

రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి అనుగుణంగా ప్రభుత్వ రాబడి కూడా పెరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని, తదుపరి సమావేశం నాటికి స్పష్టమైన ఫలితాలు చూపించాలని ఆయన ఆదేశించారు.

# అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్



ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12ి), నూరుల్ హసన్ (12ి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.తర్వాత 155 పరగుల టార్గెట్‌తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది. తుది జట్లు బంగ్లాదేశ్- తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్ అఫ్గానిస్థాన్- సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్‌ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ




# ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్ చోప్రాకు కోచ్‌గా వ్యవహరిస్తుండటం విశేషం.

## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన

# హార్దిక్ పాండ్యా





టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో “మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)” అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. “4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము” అని అన్నారు.

# ఒమన్‌తో మ్యాచ్‌కు టీమిండియాలో మార్పులు



డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనుకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణలు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్-4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.

## ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా

# స్మృతి మంధాన



భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో మంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ కంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరఫున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక్కొక్క స్థానం ఎగబాకి నాలుగు, ఐదవ స్థానాలకు చేరుకున్నారు.

ICC

# రబాడాపై 3 నెలలు సస్పెన్షన్ చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి డోపింగ్ వివాదం కలకలం సృష్టించింది. నెదర్లాండ్స్ ఫాస్ట్ బౌలర్ వివియన్ కింగ్మాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మూడు నెలల నిషేధం విధించింది. డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత పదార్థం వాడినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం మే 12న యూఏఈతో జరిగిన ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ లీగ్ 2 వన్డే మ్యాచ్ అనంతరం నిర్వహించిన డోపింగ్ టెస్ట్‌లో కింగ్మా శాంపిల్‌లో బెంజోయ్లెకాగ్నిన్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు గుర్తించారు. ఇది కొకైన్‌కు సంబంధించిన ఒక మెటాబోలైట్, ఐసీసీ యాంటీ-డోపింగ్ కోడ్ ప్రకారం దీనిని డోపింగ్ పదార్థంగా పరిగణిస్తారు. కింగ్మా తన తప్పును అంగీకరించినప్పటికీ, ఈ పదార్థాన్ని మ్యాచ్ సమయంలో కాకుండా వ్యక్తిగత సందర్భంలో ఉపయోగించినట్లు వివరించాడు. ఐసీసీ ఈ వివరణను పరిగణనలోకి తీసుకుని, అతనిపై ఆగస్టు 15, 2025 నుంచి మూడు నెలల నిషేధాన్ని ప్రకటించింది. అయితే, ఐసీసీ ఆమోదించిన చికిత్సా కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా పూర్తి చేస్తే అతని నిషేధ కాలాన్ని ఒక నెలకు తగ్గించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, మే 12 తర్వాత కింగ్మా ఆడిన మ్యాచ్‌లలో అతని వ్యక్తిగత రికార్డులన్నీ రద్దు అవుతాయి. యూఏఈతో జరిగిన వన్డే, నేపాల్, స్కాట్లాండ్‌తో జరిగిన రెండు వన్డేలు, ఒక టీ20 మ్యాచ్‌లో అతను సాధించిన పరుగులు, వికెట్లు, క్యాచ్‌లు రికార్డుల నుంచి తొలగించనున్నారు.

# లిటిల్ హార్ట్స్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్




మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మేద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.

అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి.

దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్ట్స్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు.

ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్ కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# అమరావతిలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి




నటి, నిర్మాత మంచు లక్ష్మి తన సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించారు. 'టీచ్ ఫర్ చేంజ్' అనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా తాజాగా అమరావతి పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలను ఆమె దత్తత తీసుకున్నారు. ఇటీవల తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో పది పాఠశాలలను దత్తత తీసుకున్నామని గుర్తుచేసిన మంచు లక్ష్మి, ఇప్పుడు అమరావతిలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థతో పాటు మరికొందరు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మా లక్ష్యం. పాఠశాలలకు ఏం కావాలో అవన్నీ మేం సమకూరుస్తాం" అని ఆమె పేర్కొన్నారు.తమ సేవలు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని, ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని మంచు లక్ష్మి తెలిపారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభించిన 'టీచ్ ఫర్ చేంజ్' ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. కాగా, మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన 'దక్ష' చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీ్రలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీ్రలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీక్రి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.





# ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు.